

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
సోమవారం 29, జనవరి 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## మహిళలు అన్ని రంగాల్లో
# ముందుండాలి

కావ్య హాస్పిటల్స్
సీఈఓ డా.కావ్యచంద్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** సమాజంలో మహిళలు ప్రత్యేక స్థానం కలిగి ఉన్నారని అలాంటి మనం మహిళలుగా సంపూర్ణ ఆరోగ్యాన్ని కలిగి ఉండి అన్ని రంగాల్లో ముందుండేలా కృషి చేయాలని కావ్య హాస్పిటల్స్ సీఈవో డాక్టర్ కావ్య చంద్ యలమూడి అన్నారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన మహిళా శక్తి సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కావ్య మిగతా 2లో..



## 50వ డివిజన్‌లో.. మంత్రి తుమ్మలకు
# ఆత్మీయ అభినందన సభ

**ఖమ్మం కార్పోరేషన్, కెరటం న్యూస్:** ఖమ్మం నగరంలోని 50వ డివిజన్ లో ఆదివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆత్మీయ కలయిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తుమ్మల మాట్లాడుతూ గతంలో ఖమ్మం నియోజక వర్గ పరిధిలోని సామాన్య ప్రజలు, ఉద్యోగ-వ్యాపారస్తులు అనేక ఇబ్బందులు పడ్డారని ఈ సమస్యలను తీర్చేందుకే కావాలని రాహుల్ గాంధీ గారి కోరిక మేరకు ఖమ్మం అసెంబ్లీ నుంచి పోటీచేసి మీ అందరి ఆధర ఆభిమానాలతో భారీ మెజారిటీతో గెలిచాను అని మిగతా 2లో..





# రాష్ట్రం యావత్తూ చర్చ జరిగేలా కేపీఎల్ టోర్నీ

కేపీఎల్ లోగో ఆవిష్కరణలో ప్రముఖ వైద్య నిపుణులు డా.ప్రదీప్ కూరపాటి

5లో



# సమాజాన్ని మార్చగలిగే శక్తి సాహిత్యానికుంది

- అక్షరాల తోవ 6వ వార్షికోత్సవంలో వక్తలు
- వార్షికోత్సవ సంచిక ఆవిష్కరణ
- కథల, కవితల విజేతలకు పురస్కారాలు ప్రదానం

5లో



నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన
# హామీలను నెరవేర్చాలి

- డి.వై.యఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట.రమేష్

5లో

## మహిళలు అన్ని రంగాల్లో

# ముందుండాలి

(మొదటిపేజీ తరువాయి..)

హాస్పిటల్స్ సీఈఓ డా.కావ్యచంద్ యలమూడి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.కావ్య మాట్లాడుతూ... మహిళలు మంచి విద్యను అభ్యసించి అన్ని రంగాలలో ముందంజలో ఉండాలి, అపుడే సమాజం, దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కావ్య హాస్పిటల్స్ ఖమ్మంలో స్త్రీల సమస్యలకు సత్వర పరిష్కారం చూపిస్తున్నదని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొట్ట మొదటి మహిళ ఎండోక్రినాలజిస్ట్, మొదటి మహిళా ఫిజిషియన్ హాస్పిటల్ కావటం విశేషం అని అన్నారు. మహిళలకు సంపూర్ణ ఆరోగ్యం చాలా అవసరమని అన్నారు. కావ్య హాస్పిటల్ లో పేద, మధ్యతరగతి సహా అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన, అధునాతన వైద్యం తక్కువ ఖర్చుతోనే అందిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా డయాబెటిక్, హార్మోన్ల అసమతుల్యత, సీజనల్ వ్యాధులు, తదితర అనారోగ్య సమస్యలకు చక్కని పరిష్కారం అందిస్తున్నామని అన్నారు. తమ హాస్పిటల్‌లో రోగులకు మరిన్ని వైద్య సేవలు తక్కువకే లభించేలా హెల్త్ కార్డులు అందజేస్తున్నామని డా. కావ్య తెలిపారు. ఇప్పటికే జిల్లాలో తమ హెల్త్ కార్డులకు మంచి స్పందన లభించిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో కావ్య హాస్పిటల్స్ చైర్మన్ రవీందర్ యలమూడి, ప్రసూన పారుపల్లి మరియు సిబ్బంధి పాల్గొన్నారు.

## 50వ డివిజన్‌లో.. మంత్రి తుమ్మలకు

# ఆత్మీయ అభినందన సభ

(మొదటిపేజీ తరువాయి..)

తెలిపారు.నా చిరకాల కోరిక ఉమ్మడి ఖమ్మం జిల్లా సీతారామ ప్రోజెక్ట్ పూర్తి కోసం రైతుగా ఉన్న నన్ను రాష్ట్ర వ్యవసాయ మంత్రిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియమించారు అని తెలిపారు. ఖమ్మం నగరంలో ఇకనుంచి అరాచకాలకు తావు లేదని,ఖమ్మం అసెంబ్లీ నియోజక ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురి కావొద్దని..మీ కోసం నేను ఉన్నాను అని తెలిపారు. ఈ క్రమంలో ఆత్మీయ అభినందన సభకు హాజరు అయిన ప్రతి ఒక్కరితో ఫోటోలు దిగి నేను ఉన్నాను మీకు..మీకు ఎలాంటి దిగులు లేదు అని సంతోషాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ నాయకులు గొడవర్తి శ్రీనివాసరావు, కరుణ, ప్రజలు సుమారు 800ల వరకు హాజరయ్యారు.

# స్టాఫ్ నర్స్ ఫలితాలలో యులైక్ కోచింగ్ సెంటర్ ప్రభంజనం

- 93 మంది నర్సింగ్ ఆఫీసర్ల్ గా ఎంపిక



**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ప్రకటించిన స్టాఫ్ నర్స్ ఫలితాల లో ఖమ్మం నగరం యూలైక్ కోచింగ్ సెంటర్ ప్రభంజనం సృష్టించింది.జోన్ 1,2,3,4 లో రిజర్వు నాన్ రిజర్వు కేటగిరీ నుండి 155 మంది విద్యార్థినిలకు గాను 93 మంది నర్సింగ్ ఆఫీసర్స్ గా సెలెక్ట్ అయ్యారని కోచింగ్ సెంటర్ డైరక్టర్ మంద రామారావు తెలిపారు. 90 రోజులు పాటు శ్రమించి విద్యార్థుల ఉన్నతమైన భవిష్యత్తు కోసం పట్టుదల తో సిలబస్ పూర్తి చేసి నిరంతర ప్రాయంగా, చేసినా కృషి వలన అద్భుతమైన ఫలితాలు సాధించామని తెలిపారు నర్సింగ్ ఆఫీసర్స్ గా ఎన్నికైన వారికి ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలియజేశారు. త్వరలో అభినందన సభ ఉంటుందని తెలిపారు.

# త్రివేణి విద్యార్థులకు మోటివేషన్‌లు, సన్మానాలు







**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్:** 2022-23 విద్యా సంవత్సరంలో త్రివేణి పాఠశాల నుండి 10/10 జిపిఏ సాధించిన విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఈరోజు త్రివేణి యాజమాన్యం సత్కారం చేయడం జరిగింది. త్రివేణి పాఠశాలలోని సత్తుపల్లి ఖమ్మం బ్రాంచ్ లకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఈ సత్కారాన్ని గ్రహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న త్రివేణి పాఠశాలల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు కేవలం చదువులోనే కాదు సద్గుణాలలోనూ అందరికంటే ముందుంటారని నిత్యం తమ యొక్క నైపుణ్యాలను పెంచుకోవడం కోసం ప్రయత్నం చేయడానికి త్రివేణి ఎల్లప్పుడూ అనుకూలమైన అవకాశాలను కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలైన విద్యార్థుల తల్లిదండ్రులు త్రివేణి పాఠశాల తమకు ఒక మైలురాయి వంటిదని త్రివేణి పాఠశాలలో చదివించడం ఎంతో గర్వకారణం అని తెలియజేశారు. ఇదే కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ ప్రతి వ్యక్తి ప్రతి విద్యార్థి తనను తాను ఎల్లప్పుడూ తీర్చిదిద్దుకుంటూ ఇంట్రా మోటివేటర్గా ఎదగాలని అన్నారు. అనంతరం ప్రముఖ సైకాలజిస్ట్ మోటివేషనల్ స్పీకర్ కార్పొరేట్ ట్రైనర్ డాక్టర్ వంగిపురపు శ్రీనాథ చార్యులు గారి చేత 2023 24 విద్యా సంవత్సరంలోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. మనిషికి లేదా విద్యార్థికి తన మీద నమ్మకం ఉండాలని ఆత్మవిశ్వాసంతో పని చేస్తే విజయాన్ని సాధించవచ్చని నమ్మకూడని విషయాల పట్ల లేదా అనవసరమైన విషయాల పట్ల విద్యార్థులు నమ్మకాన్ని కలిగి ఉంటే జీవితాలు ఏమి సాధించలేరని విద్యార్థులు ఎల్లప్పుడు తమను తాము ఉద్ధరించుకోవడం కోసం తమలో ఉన్న నైపుణ్యాలను శక్తిని గుర్తించుకుంటూ వాటిని అభివృద్ధి పరచుకోవాలని సూచించారు అంతేకాకుండా రానున్నది పరీక్షలు కాలం ఈ సమయంలో విద్యార్థులు ఆహారపు అలవాట్లు మరియు వ్యక్తిగత అలవాటులను తమ యొక్క లక్ష్యానికి అనుగుణంగా మార్చుకుంటూ తమను తాను సరిదిద్దుకుంటూ పరీక్షలకు సన్నద్ధం కావాలని నమ్మకాన్ని ఎప్పుడు కోల్పోవద్దని ఎవరి మీద వాళ్ళకి నమ్మకం ఉంటే వాళ్ళు కచ్చితంగా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని వంగిపురపు శ్రీనాథ చార్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ఖమ్మం త్రివేణి పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ సత్తుపల్లి త్రివేణి పాఠశాల ప్రిన్సిపాల్ ఎం వేణుగోపాల్ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విప్లవ పార్టీల మహాసభలను జయప్రదం చేయండి


## గుర్రం అచ్చయ్య పిలుపు



**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్ ప్రతినిధి:** సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా , పీసీసీ సిపిఐ ఎంఎల్, సిపిఐ ఎంఎల్ రెవల్యూషనరీ ఇనిషియేటివ్ మూడు విప్లవ పార్టీలు ఐక్యమౌతున్న సందర్భంగా మార్చి3, 4,5 తేదీలలో ఖమ్మంలో అఖిలభారత మహాసభలో జరుపుకుంటున్నారని, మూడో తేదీన ఖమ్మంలో గొప్ప ప్రజా ప్రదర్శన పెవిలియన్ గ్రౌండ్లో బహిరంగ సభ ను నిర్వహిస్తున్నామని, 300 మంది ప్రతినిధు లతో యూనిటీ మహాసభను జరుపుతున్నమని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ( ప్రజాపంథా )రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య పిలుపునిచ్చారు. ఎం వెంకటయ్య పాలెం గంగవరపు శ్రీనివాసరావు స్మారక భవనంలో పార్టీ గ్రామ జనరల్ బాడీ గ్రామ కార్యదర్శి తోకల ఉపేందర్ అధ్యక్షతనఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి గుర్రం అచ్చయ్య ముఖ్య వక్తగా హాజరై మాట్లాడుతూ, భారతదేశంలో సమ సమాజం,నూతన ప్రజాస్వామిక,సోషలిస్టు రాజ్యం కావాలనే ఆశయంతో పనిచేస్తున్న పార్టీ యనీ, మతోన్మాదానికి, ఫా సిజానికి,ని రం కుశత్వానికి,అవినీతి వ్యతిరేకంగా పోరాడుతున్న పార్టీ అని, లౌకిక ప్రజాస్వామ్య పౌరహ క్కులకై గొంతు విప్పుతున్న పార్టీ అని, కార్మికుల,వ్యవసాయ కార్మికుల,రైతుల,ప్రజల దయనందిన సమస్యలపై నిత్యం పోరాటం నిర్వహిస్తున్న పార్టీ యనీ అన్నారు. కార్పొరేట్ల దోపిడీని లూటిని వ్యతిరేకిస్తున్నదని, సామ్రాజ్యవాదంతో భారతదేశం జూనియర్ పాట్నర్గా వ్యవహ రించడాన్ని, దేశ, విదేశాల్లో సాగిస్తున్న అమానుషమైన మార్కెట్ల లూటికి వ్యతిరేకంగా పోరాడుతున్న పార్టీ అని ఆయన అన్నారు. ఈ పోరాటాల కొనసాగింపులో ఎన్నో త్యాగాలు చేసిందని, ఎందరో తమ అమూల్యమైన ప్రాణాలను జీవితాలను విప్లవోద్యమం కోసం అర్పించారని ఆయన అన్నారు. వర్తమాన భారత విప్లవోద్యమం అనేక వడు దుడు కులను ఎదుర్కొంటున్నదని, సరైన ప్రజా పంథా రూపు దిద్దుకోవడానికి ప్రయాస పడుతుందని మారిన పరిస్థితులను సరిగా అంచనా వేసుకోలేక పోయిందని, అభివృద్ధి చెందుతున్న దేశ పెట్టుబడిదారీ విధానం విసిరే సవాళ్ల ను అధిగమించడానికి కమ్యూనిస్టు విప్లవో ద్యమం సైతం మార్పులు చేసుకోవలసి ఉన్నదని, ఆ కృషి కొనసాగింపే ఈ మూడు పార్టీల ఐక్యత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన కార్యదర్శి బందెల వెంకయ్య, జిల్లా నాయకులు మలీదు నాగేశ్వరరావు, కుర్ర వెంకన్న, మారుతి మల్లయ్య, శీలం పూలమ్మ, గ్రామ సర్పంచ్ మందాటి సంధ్యారాణి, రెంటాలయాదగిరి,రెంటాల రామదాసు బం దెల లలిత, కొట్టే సత్యవతి,గోసు పుల్లయ్య, దొండేటి సత్యం, తాళ్లూరి వెంకటయ్య, స్వామి, శీ లం లెనిన్, నాగార్జున్, రామనాథం, సత్యనారాయణ, పెద్ద వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ నామ అదేశాలతో పలు కుటుంబాలకు పరామర్శ





ఖమ్మం టౌన్, కెరటం న్యూస్: బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ నేతృత్వంలో ఆదివారం రఘునాధ పాలెం మండలం పరికల బోడుతండాలో మృతి చెందిన శతాధిక వృద్ధుడు బానోత్ బిల్యా నాయక్ కుటుం బాన్ని పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూల మాల వేసి సంతాపం తెలిపి, నివాలర్పిం చారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్య లను పరామర్శించి ,తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి, వారిని ఓదార్చారు.మృతుడి ఆత్మకు శాంతి కలగాలని దైవాన్ని ప్రార్ధించారు .ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రఘునాధపాలెం మండల అధ్యక్షులు అజ్మీరా వీరూ నాయక్, ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్,నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, సర్పంచులు ధరావత్ రామ అరుణ నాయక్, గుజారి అమర్ సింగ్ ,మోతీలాల్ ఉప సర్పంచ్ బానోత్ ఈరి,వాకదాని కోటేశ్వర రావు, వార్డు సభ్యులు చందులాల్ తదితరులు పాల్గొన్నారు .కాగా అదే గ్రామంలో మృతి చెందిన బానోత్ పార్వతి భౌతిక కాయాన్ని కూడా సందర్శించి నివాలర్పించారు.

**ఫోన్‌లో ఎంపీ నామ పరామర్శ**

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఫోన్ లో మృతుడు బిల్యా నాయక్ కుటుంబాన్నిపరామర్శించారు.ఈ సందర్భంగా ఎంపీ నామ ఫోన్ లో కుటుంబ సభ్యులతో మాట్లాడి, వివరాలు అడిగి తెలుసుకు న్నారు. మృతుడికి సంతాపం తెలిపి, నివాలర్పిం చారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపి, ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు ఎంపీ నామ నాగేశ్వరరావు.

## ముకుంద చారి ట్రబుల్ ట్రస్ట్ కార్యాలయం ప్రారంభం

- **ముఖ్యఅతిథి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వేణుగోపాల్**





ఖమ్మం త్రీ టౌన్, కెరటం న్యూస్: ఖమ్మం జిల్లా ట్రంక్ రోడ్ శివాలయం షాపింగ్ కాంప్లెక్స్ నందు ముకుంద చారి ట్రబుల్ ట్రస్ట్ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వేణుగోపాల్ పాల్గొని ప్రారంభించారు . అనంతరం వచ్చిన పలువురు అతిథులు ట్రస్ట్ చైర్మన్ చెరుకూరి రాజీ ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ చెరుకూరి రాజీ మాట్లాడుతూ ఈ ట్రస్టు ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామని నిరుపేదలకు ఆహార పొట్లాలు పంపిణీ , దుప్పట్లు మరియు రగ్గులు పంపిణీ అలాగే ముగ్గుల పోటీలు నిర్వహించడం ఉచితంగా మందులు పంపిణీ వంటి కార్యక్రమాలు ఎన్నో చేపట్టారని అన్నారు . మందు మందు ఈ ట్రస్ట్ ద్వారా మరికొన్ని సేవలు నిర్వహిస్తామని ఎంతో మందికి ఉపయోగపడేలా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో పరుచూరి సేవ సమితి నిర్వాకులు పున్నయ్య చౌదరి , కె వి సత్యనారాయణ , త్రీ టౌన్ సిపిఎం నాయకులు యర్ర శ్రీకాంత్ , సుబ్బారావు , చెరుకూరి భాస్కరరావు , వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తునికాకు టెండర్లు పిలిచి వెంటనే ఫ్రూనింగ్ ప్రారంభించాలి

- **సిపియం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్**



**కెరటం న్యూస్ జనవరి 28 దుమ్ముగూడెం:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తునికాకు టెండర్లు ప్రక్రియ పూర్తి చేసి వెంటనే తునికాకు ఫ్రూనింగ్ పనులు ప్రారంభించాలని సిపిఎం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ వారం సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం ఎలమంచి సీతారామయ్య భవన్ ములకపాలో యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ అతిథిగా పాల్గొన్న అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ తూనికాకు ఆదివాసీలకు తునికాకు కార్మికులకు రెండో పంట లాంటిదనీ వ్యవసాయం తర్వాత ఆదాయం తెచ్చిపెట్టే తునికాకు ఫ్రూనింగ్ పనులను ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టర్లను టెండర్లకు పిలవకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు, టెండర్లు పిలిచిన వెంటనే ఫ్రూవినింగ్ ప్రారంభించాలని అన్నారు, గత 2016 నుండి 2021 పెండింగ్లో ఉన్న తనికాకు బోనస్ నీ వెంటనే విడుదల చేయాలని ,పోడు భూములకు పట్టాలు రాని వాళ్లకు వెంటనే పట్టాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు ఎలమంచి రవికుమార్, మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, కొరసా చిలకమ్మ, మర్మం సమ్మక్క, యలమంచి శ్రీనుబాబు, ఎండి మహమ్మద్ బేగ్, సోడి రాంబాబు, కూరం వీరభద్రం, సోయం వీర్రాజ్, సరియం ప్రసాద్,కొమరం చంటి, వర్స చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## బుడిగెం కృష్ణమూర్తి ఆశయాల కోసం కృషి చేయాలి

### 17వ వర్ధంతి సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్



ఖమ్మం గాంధీ చౌక్, కెరటం న్యూస్: నిరంతరం ప్రజల కోసం పనిచేసే వ్యక్తి బుడిగెం కృష్ణమూర్తి అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ గారు కొనియాడారు. స్థానిక గాంధీ చౌక్ లో బోడిగం కృష్ణమూర్తి గారి స్తూపం వద్ద 17వ వర్ధంతి సభ జరిగింది ముందుగా కృష్ణమూర్తి చిత్రపటానికి యర్రా శ్రీకాంత్ పూలమాల లేసి నివాళులర్పించారు అనంతరం సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యురాలు పత్తిపాక నాగ సులోచన అధ్యక్షతన 17వ వర్ధంతి సభ జరిగింది ఈ సభకి ముఖ్య అతిథిగా హాజరైన యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం కష్టజీవుల కోసం చిన్న వ్యాపారస్తులు అభివృద్ధి కొరకు బుడిగం కృష్ణమూర్తి ఎంతో కృషి చేశారని ఆయన గుర్తు చేశారు ముఖ్యంగా గాంధీచౌక్ ప్రాంతాల్లో వ్యాపారస్తులకి ఎప్పుడు ఎవరికి ఏ సమస్య వచ్చినా వెన్నంటూ నిలబడే వారని ఆయన తెలిపారు కృష్ణమూర్తి గారు లేని లోటు పార్టీకి వ్యాపారస్తులకి తీరని లోటు అని ఆయన తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు వర్ధంతి సభలో బుడిగెం కృష్ణమూర్తి గారి కుమారుడు డాక్టర్ బుడేగం రమేష్ గారు సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ రావు సీనియర్ నాయకులు బండారు యాకయ్య త్రీ టౌన్ కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ కే సైదులు, డివైఎఫ్ఐ త్రీ టౌన్ కార్యదర్శి శీలం వీరబాబు త్రీ టౌన్ కమిటీ సభ్యులు గబ్బెటి పుల్లయ్య, పాశం సత్యనారాయణ, యర్రా మల్లికార్జున్, వేముల వెంకటేశ్వర్లు, ఉపేందర్ ,జీ పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 4న బీ.ఆర్.యస్ వైరా నియోజకవర్గ సమావేశం

- **పాల్గొనున్న బీ.ఆర్.యస్ రాష్ట్ర అగ్రనేతలు..**

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్: తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు త్వరలో జరగనున్న పార్లమెంటరీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి నియోజకవర్గంలో సమావేశాలు పెట్టాలని బీ.ఆర్.యస్ పార్టీ ఆదేశాలు ఈ నేపథ్యంలో ఖమ్మం పార్లమెంటరీ వైరా నియోజకవర్గ సమావేశం ఫిబ్రవరి 4న వైరా లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి బీ.ఆర్.ఎస్ రాష్ట్ర అగ్రనేతలతో పాటు ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ %ం% ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పార్థసారధి రెడ్డితో పాటు పలువురు అగ్రనేతలు జిల్లా నాయకులు ఈ సమావేశంలో పాల్గొననున్నారు.

## కార్మికులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి




ఖమ్మం టౌన్, కెరటం న్యూస్: ఖమ్మంలో టి ఎస్ యు ఇ ఇ యు . సి ఐ టి యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా జనరల్ బాడీ సమావేశం జరిగింది . సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కె . ఈశ్వరరావు సీఐటీయూ , ఖమ్మం జిల్లా , ఖమ్మం ప్రధాన కార్యదర్శి కళ్యాణపు వెంకటేశ్వరరావు , కంపెనీ కార్యదర్శి ఎం ప్రసాద్ , జిల్లా అధ్యక్షులు బి .పుష్ప రాణి , కార్యదర్శి , కామినేని నాగేశ్వరావు . వర్కింగ్ ప్రెసిడెంట్ . దొడ్డ వెంకటలు పాల్గొన్నారు . ఈ సందర్భంగా డైరీ ని క్యాలెండర్లో ఆవిష్కరించినారు . ఈ సమావేశంలో డివిజన్ నాయకులు, పి సి ఏ , మీటర్ రీడింగ్ కార్మికులు , అర్టిజన్ , అన్ మాన్ ఎస్ పి ఎం , జ ఎల్ ఎం,ఐఎం, ఎల్ఐ, యూడీసీ, ఏఓ, ట్రాన్సకో , సీబీద్ తదితర నాయకులు , కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు . ఈ సమావేశం పలు డిమాండ్లను చేయడం జరిగింది , ముఖ్యంగా పసు రేటు కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని ఆర్టిజన్ కార్మికులను పర్మినెంట్ చేయాలని 2014 బ్యాచి జేఎల్ఎం కార్మికులకు ఏరియర్ ఇవ్వాలని ఎన్పీడీసీఎల్ లో ఖాళీ అయిన పోస్టులను భర్తీ చేయాలని ఆగిపోయిన ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని అందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని , సబ్ స్టేషన్ మరియు ఫీల్డ్ లో కార్మికుల కొరతను పూరించాలని . రిటైర్ అయిన కార్మికులను మరల నియమించకుండా ఆ స్థానంలో అర్హత కలిగిన మీటర్ రీడర్లో బిల్ కలెక్టర్లు అనుమాన్ కార్మికులను నింపాలని , రాబోవు ఉద్యోగ నోటిఫికేషన్ వీరికి అవకాశం కల్పించాలని, సమావేశం డిమాండ్ చేసింది మరియు విద్యుత్ ఉద్యోగులకు తక్షణం డిఏ ఇవ్వాలని సమావేశం తీర్మానం చేసింది.

## మున్నూరుకాపు సంఘం నేత సీతారామయ్య మృతి

- **పలువురు జర్నలిస్టులు, మున్నూరు కాపు సంఘం నేతల నివాళి**





**నేలకొండపల్లి కెరటం న్యూస్ జనవరి 28:** నేలకొండపల్లి పట్టణానికి చెందిన మున్నూరు కాపు సంఘం నాయకులు కందికొండ సీతారామయ్య(80) ఆదివారం మృతి చెందారు. ఆయన గత కొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనకు భార్య, ఒక కుమార్తె, ముగ్గురు కుమారులు ఉన్నారు. విషయం తెలుసుకున్న నేలకొండపల్లి మండల ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు అత్తులూరి హనుమంతరావు, గౌరవ సలహాదారులు కొల్లి హరీష్ బాబు, అధ్యక్షుడు దేగల వెంకటేశ్వరరావు, కోశాధికారి బైరం ప్రసాద్, సభ్యులు మేళ్లచెరువు వెంకటేశ్వర్లు, కోలేటి నారాయణ, ఎన్డీకర్ణ, మున్నూరు కాపు సంఘం నాయకులు మారిసెట్టి వెంకటేశ్వరరావు, వివిధ పార్టీల నాయకులు సీతారామయ్య భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- ఉద్యోగాల నోటిఫికేషన్లను, నిరుద్యోగ భృతిని అమలు చేయాలి
- టి.యస్.పి.యస్.సి బోర్డులో ఇతర ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి
- డి.వై.యఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట.రమేష్



**కెరటం న్యూస్ (జనవరి 28):** తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలనీ,ఉద్యోగాల నోటిఫికేషన్లను నిరుద్యోగ భృతినీ అమలు చేయాలనీ డి.వై.యఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట.రమేష్ తెలిపారు. స్థానిక యన్.యస్.పి క్యాంప్ సుందరయ్య భవన్లో డి.వై.యఫ్.ఐ జిల్లా ఆఫిస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షుడు మద్దాల. ప్రభాకర్ అద్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఆయన అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతన కాంగ్రెస్ ప్రభుత్వం సియం రేవంత్ రెడ్డి టి. యస్.పి.యస్.సి బోర్డును ప్రక్షాళన చేయడాని డి.వై.యఫ్.ఐ హర్షం వ్యక్తం చేస్తుందని, గత బి.ఆర్.యస్ పాలనలో జరిగిన తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వం జరగకుండా చూడాలని ఆయన సూచించారు.గత బి. ఆర్.యస్ పాలన లో నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం జరిగిందని, గత బోర్డు అవినీతి, అక్రమాలకు పాల్పడిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాం లో ఏర్పడిన కొత్త బోర్డు గతంలో జరిగిన అవక వతవకలు, అవినీతి అక్రమాలను నివారించి అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఆయన అన్నారు.రాష్ట్రంలో తక్షణమే మెగా డి.యస్.సి వేయలని సుమారు 20వేల ఉపాధ్యాయ పోస్టులు, అలాగే యూనివ ర్సిటీలలో అధ్యాపక, ప్రొఫెసర్ పోస్టులను, గురుకులాల్లో అధ్యాపక పోస్టులను పూర్తిగా భర్తీ చేయాలని ఆయన తెలిపారు.నిరుద్యోగులకు ఏడాదిలోపు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాల భర్తీ హామీలను నెరవేర్చాలనీ, ఉద్యోగాల నోటిఫికే షన్లను, నిరుద్యోగ భృతినీ అమలు చేయాలని. ,టి.యస్.పి.యస్.సి బోర్డు లో ఇతర ఖాళీగా ఉన్న పోస్టులను అన్నిటినీ భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావే శంలో డి.వై.యఫ్.ఐ జిల్లా కార్యదర్శి షేక్.బషి రుద్దిన్, యంగ్ ఉమెన్ రాష్ట్ర కన్వీనర్ రోష్ని ఖాన్,జిల్లా ఆఫిస్ బెరర్స్ చింతల. రమేష్,శీలం. వీరబాబు, సత్తెనపల్లి. నరేష్, భూక్యా.ఉపేందర్ నాయక్, కూరపాటి శ్రీనివాసరావు, దిండు మంగపతి, బొడ్డు.మధు,రాంసెట్టి.సురేష్, చిత్తారు.మురళి తదితరులు పాల్గొన్నారు.

# శుభ కార్యంలో పాల్గొన్న మల్లు నందిని



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** పెనుగంచిప్రోలు గ్రామంలో వల్లబి గ్రామ వాస్తవ్యులు కన్నేటి సంతోష్ కుమార్, రూప దంపతుల కుమార్తె, కుమారుడు చి.లిఖిత శ్రీ, చి.రణదేవ్ అన్నప్రాసన కార్యక్రమంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రం యావత్తూ చర్చ జరిగేలా కేపీఎల్ టోర్నీ

- కేపీఎల్ లోగో ఆవిష్కరణలో ప్రముఖ వైద్య నిపుణులు డా.ప్రదీప్ కూరపాటి



**ఖమ్మం స్పోర్ట్స్, కెరటం న్యూస్ ప్రతినిధి:**రాష్ట్రం యావత్తు చర్చ జరిగేలా ఖమ్మం ప్రీమియర్ లీగ్ (కేపీఎల్) క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహిస్తామని ప్రముఖ పీడియాట్రిక్ వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ అన్నారు. ఖమ్మం ప్రీమియర్ లీగ్ లోగో ఆవిష్కరణను ఆదివారం ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో ప్రముఖ కార్పొరేటర్ కమస్తపు మురళి, మిక్కిలినేని నరేంద్ర చౌదరి, ప్రముఖ పీడియాట్రిక్ వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, డివై ఎస్ ఓ సునీల్ రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి మొహ్మద్ మతిన్, వేళ్ళ రవి, డాక్టర్ రవి, అసిఫ్, నరేష్, వెంకట్, మహేష్, అశ్రిఫ్, శ్రీకాంత్ , కరీం లోగో ఆవిష్కరణ అనంతరం డాక్టర్ కూరపాటి ప్రదీప్ మాట్లాడుతూ... గత ఏడు సంవత్సరాలుగా టోర్నమెంట్ ని నిర్వహిస్తున్నామని ఈ సంవత్సరం అంతర్జాతీయ స్థాయి పరిమాణాలతో టోర్నమెంట్ ని రాష్ట్రం మొత్తం మాట్లాడుకునే విధంగా ఏర్పాటు చేశామనీ, దానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని డా.ప్రదీప్ అన్నారు. త్వరలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు చేతుల మీదుగా ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నామని తెలిపారు.

# సమాజాన్ని మార్చగలిగే శక్తి సాహిత్యానికుంది




**ఖమ్మం టౌన్, జనవరి 28, కెరటం న్యూస్:** సాహిత్యాన్ని మార్చగలిచే శక్తి సాహిత్యానికుందని ప్రముఖ సాహితీ సంస్థ అక్షరాల తోవ ఆరో వార్షికోత్సవ సభలో పలువు రు వక్తలు ఉద్ఘాటించారు. ఖమ్మంలోని రిక్కాబజార్ హైస్కూల్ ప్రాంగణంలో ఆదివారం ఉదయం అక్షరాల తోవ సాహిత్య సంస్థ ఆరో వార్షికోత్సవ సభ నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగింది. తొలుత అంతర్జాతీయ స్థాయిలో గెలుపొందిన కథలు, కవితలతో ప్రచురించిన వార్షికోత్సవ సంచికను ప్రముఖ కవి, విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు, పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షు లు యలమద్ది వెంకటేశ్వర్లు(వై.వి) ఆవిష్కరించారు. అనంతరం మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ కష్టజీ వికి ఇరువైపులా ఉండేవాడే కవి అని అన్నారు. నిత్యం సమాజంలో జరుగుతున్న సంఘటనలను సాహిత్యం ద్వారా వివరిస్తూ అందరినీ చైతన్యపరచాలన్నారు. ఆరేళ్లుగా సాహిత్యంలో విశేషకృషి గావిస్తున్న అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్‌ను అభినందించారు. మరో అతిథి యలమద్ది వెంకటేశ్వర్లు(వై.వి) మాట్లాడుతూ తనకు సాహిత్యంలో ప్రవేశం లేదని, అభిరుచి ఉందని, సాహి త్యాన్ని ప్రోత్సహించే వారంటే ఇష్టమని, అందుకు తాను ఇతోధికంగా సాయం చేస్తుంటానని అన్నారు. అనంతర ం కథా విజేతలు బి.కళాగోపాల్(నిజామాబాద్), బివి శివప్రసాద్ (విజయవాడ), పొత్తూరి సీతారామరాజు (కాకినాడ) అక్షరాలతోవ పురస్కారంతో పాటు నగదు బహుమతులను అందచేశారు. కంచర్ల శ్రీనివాస్(ఖమ్మం) కు ప్రోత్సాహక బహుమతిని అందచేశారు.కవితా



విజేతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి, వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు వురిమళ్ల సునంద, ప్రముఖ కవులు రౌతు రవి, లెనిన్ శ్రీనివాస్, అక్షరాల తోవ నిర్వాహకులు దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్, కవులు సయ్యద్ షఫీ, కన్నెగంటి వెంకటయ్య, కొమ్మవరపు కృష్ణయ్య, మేడగాని శేషగిరి, గద్దపాటి శ్రీనివాస్, షకూర్, తోట సుభాషిణి, ఇబ్రహీం నిర్గుణ్ తదితరులు పాల్గొన్నారు. మొగిలి గుణకర హస్యవల్లరి, పాగి వెంకన్న, మూసా పాటలు సభికులను అలరించాయి.